VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 18 సెప్టెంబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 51

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





మా పాలనలో బంధు ప్రీతికి తావులేదు

కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారారు

స్వార్థ రాజకీయాల కోసం ప్రగతిని అడ్డుకుంటున్నారు

తెలంగాణ సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# అభివృద్ధి.. సంక్షేమం.. మాకు రెండు కళ్లు

“గత పాలకుల మాదిరి కేజీ టు పీజీ లాంటి ఆకర్షణీయ నినాదాలతో సరిపెట్టడం కాకుండా.. ఆచరణీయ కార్యాచరణతో విద్యా వ్యవస్థను విశ్వ స్థాయి ప్రమాణాలతో పునర్నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. గొప్ప విజన్‌తో ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల’ ఆలోచన చేశాం. అవి అవసరమా అని కొందరు సంకుచిత మనస్తత్వంతో ప్రశ్నించవచ్చు. ధనవంతుల పిల్లలు ఇంటర్నేషనల్ స్కూళ్లలో, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అభ్యసిస్తున్నప్పుడు.. పేద బిడ్డలు మాత్రం గాలి ఆడని బడుల్లో మగ్గిపోవాలా? వారి కలలకు రెక్కలు తొడగాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అందుకే విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడి.

హైదరాబాద్: సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం... ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. “1948, సెప్టెంబరు 17... ఈ గడ్డపై రాచరికానికి ఘోరీ కట్టి.. ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. అదే విధంగా డిసెంబరు 7, 2023.. స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలురాయి. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో.. మునుపటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచనలే ప్రామాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం.” అని సీఎం పేర్కొన్నారు. ‘ప్రజా పాలన దినోత్సవం’ సందర్భంగా బుధవారం అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రికి సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఎం.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రసంగించారు. కొందరు రాష్ట్ర అభివృద్ధి నిరోధకులుగా మారి.. వారి రాజకీయ స్వార్థం కోసం పనిచేస్తున్నారని, వారి పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లు అని, ఆ సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలని సీఎం కోరారు. విద్యపై వ్యయం.. పెట్టుబడి“గత పాలకుల మాదిరి కేజీ టు పీజీ లాంటి ఆకర్షణీయ నినాదాలతో సరిపెట్టడం కాకుండా.. ఆచరణీయ కార్యాచరణతో విద్యా వ్యవస్థను విశ్వ స్థాయి ప్రమాణాలతో పునర్నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. గొప్ప విజన్‌తో ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల’ ఆలోచన చేశాం.



## నగరంలో మరోమారు భారీ వర్షం

హైదరాబాద్: భాగ్యనగరంపై వరుణుడు ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. మేఘాలకు చిల్లు పడిందా అన్నట్లు కుండపోతను తలపించాడు. పలు ప్రాంతాలు నీటమునిగాయి. గంటల వ్యవధిలోనే పలు ప్రాంతాల్లో 15 సెం.మీ. వర్షపాతం నమోదైంది. రాత్రి 11 గంటల వరకు ముషీరాబాద్ తాళ్లబస్తీలో అత్యధికంగా 15.05 సెం.మీ.కురిసింది. సికింద్రాబాద్ మోండామార్కెట్‌లో 13.2, మెట్టుగూడలో 13.03, భోలక్‌పూర్‌లో 12.88, హెచ్‌సీయూలో 12.6, చిలకలగూడలో 12.45, మియాపూర్‌లో 12.35 సెం.మీ. నమోదైంది. బుధవారం రాత్రి తొలుత మియాపూర్ చుట్టుపక్కల భారీ వర్షం కురిసింది. తర్వాత గచ్చిబౌలి పరిసర ప్రాంతాలకు విస్తరించింది. లోతట్టు రహదారులపై మోకాళ్లలోతులో వరద చేరింది. ముంబయి జాతీయ రహదారి గంగారం వద్ద ఇరువైపులా పెద్ద ఎత్తున వరద చేరింది. రహదారులు చెరువులను తలపించాయి. నాలాలు ఉప్పొంగాయి. వరద ధాటికి గాంధీనగర్, యూసుఫ్‌గూడలో ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి.



## ‘స్వస్థ్ నారీ’ వైద్య శిబిరాలకు శ్రీకారం

అమీర్‌పేట: ‘స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్’ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లోని అమీర్‌పేట సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అంజిరెడ్డి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ‘స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్’ని మధ్యప్రదేశ్‌లో ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక తెరపై ఇక్కడ మంత్రులు వీక్షించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు.



2లో..

## నిరుద్యోగులకు అండగా ఉంటా

వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్లడి



2లో..

## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

జనం కూడా కెసిఆర్ రాక కోసం చూస్తున్నారు

రీజిలన్ రింగ్ రోడ్డులో అలైన్ మార్పు కుంభకోణం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు



2లో..

## ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు- నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు-ందని బోర్డు తెలిపింది. స్కిల్ -టె-స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు- పేర్కొంది.

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

పాక్ అణుబెదిరింపులకు లొంగేది లేదు

ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి.

భోపాల్: నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి



తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు.

## నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్

ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే మృతి

ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి

2లో..





2లో..

## ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత

900మందిని కాపాడిన సహాయక సిబ్బంది

వేగుచుక్క

## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు



హైదరాబాద్: జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక పక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



నెల్లూరు: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు- భవనాలు, పెట్టు-బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ - కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటు-ందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## ఉత్తరాఖండ్ వర్షాలకు 15మంది మృత్యువాత



900మందిని కాపాడిన సహాయక సిబ్బంది


డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో సోమవారం రాత్రి కురిసిన క్లౌడ్ బరస్ట్ భారీ వర్షాలకు 15 మంది మృతి చెందారు. డెహ్రాడూన్‌లో 13 మంది, పిథోరాఘర్, నైనిటాల్‌లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 15 మంది చనిపోయారని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ విభాగం బుధవారం తెలిపింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల వల్ల రోడ్లు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ వరదల్లో 16 మంది గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్స్‌లో 900 మందిని కాపాడారు. ముగ్గురికి తీవ్ర గాయాలైతే వారిని చికిత్స కోసం ఆసుపపత్రికి తరలించారు. నదులు ప్రవాహంతో డెహ్రాడూన్‌లో ఇళ్లకి నీరు చేరి నివాసితులు ఎన్నో ఇబ్బందులుపడ్డారు. కాగా, మంగళవాం ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో కార్మికులను తీసుకెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ టన్స్ నది మధ్యలో చిక్కుకుంది. నీటి ప్రవాహంతో కొందరు కార్మికులు గల్లంతయ్యారు. ఎనిమిది మంది మృతి చెందారు. వారిలో నలుగురు మహిళలున్నారు. ఆ ఎనిమిది మంది మృతదేహాలను పోలీసులు వెలికితీశారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటా



హైదరాబాద్: నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ గద్దె దించడంలో యువత పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని అమరవీరుల సాక్షిగా చెప్తున్నానని, సిటీ- సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ వస్తానని తమ నిరసనలకు మద్దతిస్తానని తెలియజేశారు. నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తెలంగాణకు అన్యాయం జరగవద్దనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా



న్యూఢిల్లీ: పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళుతున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ- ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం


**నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్**

**భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం**

**తెలంగాణ విమోచన దినోత్సవంలో**

**కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



హైదరాబాద్:నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**

**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**

హైదరాబాద్:తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# నగరంలో మరోమారు భారీ వర్షం

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, కృష్ణానగర్, మియాపూర్, చందనాగర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాదాపూర్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదిలాయి.

ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు.

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

హైదరాబాద్: ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ

పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్

# జర్నలిస్టుల “మెగా హెల్త్ క్యాంప్”కు అపూర్వ స్పందన.







**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, వెల్ నెస్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య పరీక్షలు.**
**సుమారు 150 మంది జర్నలిస్టులు హాజరు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

జర్నలిస్టుల “మెగా హెల్త్ క్యాంప్”కు అపూర్వ స్పందన లభించింది. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వెల్ నెస్ హాస్పిటల్ సౌజన్యంతోజర్నలిస్టుల కోసం బుధవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్నీ ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ హాల్ లో జరిగిన క్యాంప్ లో వెల్ నెస్ హాస్పిటల్ వైద్య బృందం జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం, యురాలజీ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్, జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో వైద్యం అందించారు. బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు నిర్వహించారు. హెల్త్ క్యాంప్ కు సుమారు 150 మంది జర్నలిస్టులు,


వారి కుటుంబ సభ్యులు హాజరై, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, భైర శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి.**

**వేగుచుక్క న్యూస్,కామారెడ్డి:**



ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమం జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు కామారెడ్డి పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కొదండరెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ లో పోలీసు వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశ రాజరిక పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలు అనుభవించిన బాధలనుండి తెలంగాణ సాయుధ పోరాటం, ఇతర ప్రజా ఉద్యమాల ద్వారా విముక్తి పొంది 17 సెప్టెంబర్ 1948లో పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలు పొందిన స్వేచ్ఛ స్వాతంత్రం తీరు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కృషి.

**విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి.**
**స్నేహ సొసైటీలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**





దివ్యాంగుల సంక్షేమానికి తన వంతుగా శాయశక్తుల కృషి చేస్తానని విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి అన్నారు.బుధవారం నగరంలోని స్థానిక మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాలను డి. చక్రపాణి సందర్శించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ, 33 సంవత్సరాల క్రితం తాను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేశానని, ఆ సమయంలో విద్య వ్యవస్థలో, వైద్య రంగంలో, నీటిపారుదల రంగంలో, హార్టికల్చర్ రంగంలో చాలా మార్పులు చేశానని అవి నాకు ఇంకా తీపి జ్ఞాపకాలుగా మిగిలే ఉన్నాయన్నారు. విధాత నిర్దేశమో విధి రాతయో కొంతమంది వైకల్యాన్ని సంతరించుకున్నారని, కానీ నేడు శాస్త్రీయ పరంగా, విజ్ఞాన పరంగా సరైన సమయంలో జీనోమ్ పరీక్షల ద్వారా, అవయవాల నిర్మాణం, మేదస్సు యొక్క స్థితి తెలుసుకోగలమని అన్నారు. గర్భస్థంలో ఉన్న శిశు ఏదైనా లోపాలతో ఉన్నట్లయితే లోపాలను సరిచేసి ఆరోగ్యకరమైన సాధారణ శిశువును జన్మించడానికి నేడు శాస్త్ర సాంకేతిక రంగాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని సమాజాన్ని కోరారు. జినోమ్ ఏర్పాటు చేసిన పిసి గాంధీ తనకు మంచి మిత్రుడని, ఈ రంగంలో ఆయన సహాయ సహకారాలు మనం తీసుకొని ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. వికలాంగుల సంక్షేమం కోసం ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని అధిగమించడానికి అధికారులతో మాట్లాడతానని, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో కూడా మాట్లాడి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఒక రైతుకు, ఒక సైనికుడికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఆర్ ఫౌండేషన్ అశోక్ కుమార్, సాగ్రమాట్, స్నేహ సొసైటీ, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, బిసిటియు రమణ స్వామి, మానసిక వికలాంగులు, అందులు, సిబ్బంది పాల్గొన్నారు.




**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని కామారెడ్డి లో సాందీపని కాలేజీ విద్యార్థులు బుధవారం రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో సాందీపని ఉపన్యాసకులు సురేష్, ప్రభాకర్, విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు వారిని అభినందించారు.**

# మహిళల ఆరోగ్యమే తమ లక్ష్యం.





**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.**
**ఘనంగా “స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్” మెగా ఆరోగ్య శిబిరం.**
**ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

మహిళల ఆరోగ్యమే తమ లక్ష్యం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయము నందు బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభింపబడిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మెగా ఆరోగ్య శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం దుబ్బ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మెగా ఆరోగ్య శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడం, మెరుగైన వైద్యం, నాణ్యమైన సంరక్షణ మరియు అవగాహనను నిర్ధారించడం కోసం కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 కేంద్రాలలో వైద్యఆరోగ్య అధికారులు మహిళలకు సేవాలాదిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఈఎన్‌టీ, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత పరీక్షలతో పాటు నోటి, రొమ్ము ఇతర కాన్సర్, రక్తహీనత, టెలిమానస్ సేవలు, గర్భిణులకు ఆరోగ్యం, సికిల్ సెల్ ఎనిమియా తదితర వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. మాతా శిశు సంరక్షణ (ఎంసీపీ) కార్డు, ప్రధానమంత్రి మాతృ వందన కార్యక్రమంలో పేర్లు నమోదు, సికిల్‌సెల్ కార్డు, పోషన్ ట్రాకర్‌లో లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వైద్య, ఆరోగ్య అధికారులు మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ , జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్ఠకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగిం చాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక
రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు.

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

**విశాఖపట్నం:** దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన
సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చింది జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం.

వేగుచుక్క

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు.

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి.**

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 17**









నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు బుధవారం అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.

ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర, నవీపేట, కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బోర్గాం (పి)
ఉన్నత పాఠశాల, డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్**

కాగా, ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని

జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీఈఓ సాయన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజనీర్లు చరిత్రకారులు.

**నీటిపారుదల శాఖ ఎస్ఈ రామారావు, టీఎన్జీవో నేత గైని గంగారాం.**

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



దేశాభివృద్ధిలో కీలకమైన ఇంజనీర్లు చరిత్రకారులనీ నీటిపారుదల శాఖ ఎస్ఈ రామారావు, టీఎన్జీవో నేత గైని గంగారాం పేర్కొన్నారు.నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) రామారావును ఇంజనీర్స్ డేను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ సిటీ నిజామాబాద్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోగల ఎస్ఈ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్ఈ రామారావు మాట్లాడుతూ, నిర్మాణ కట్టడాలు కాస్తా వారసత్వ సంపదలుగా, కళాఖండాలుగా మారయంటే అందులో ఇంజనీర్ల వృత్తి నైపుణ్యం, ప్రతిభ పాటవాలు ఉన్నాయని కితాబు ఇచ్చారు. ఇంజనీర్లుగా పని చేయడం, జీవితంలో తమకు దక్కిన అదృష్టంగా భావిస్తామన్నారు. టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం మాట్లాడుతూ, ఇంజనీర్ల కృషితోనే నీటిపారుదల రంగం అభివృద్ధి చెంది, రైతాంగానికి మేలు చేకూరుతుందని చెప్పారు. ఎన్నో గొప్ప కట్టడాలు కట్టిన చరిత్రకారులు ఇంజనీర్లని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ సిటీ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఇంజనీర్ల దూర దృష్టి నిర్మాణాల వల్లనే, సమాజానికి మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాఖ డిప్యూటీ ఎస్ఈ శ్రీనివాస్, క్వాలిటీ కంట్రోల్ ఈఈ ఖీమ్యా నాయక్, డీఈఈ పావని, ఏఈఈలు పూజిత నంద, జయప్రద, శ్రావణి, రాజ్యలక్ష్మి, సాయినాథ్, టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ సిటీ నిజామాబాద్ అధ్యక్షులు అట్లూరి ఠాగూర్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయుధ పోరాటాన్ని అణచడానికి నెహ్రూ కుట్ర.

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య.**

**తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం అని వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**




తెలంగాణ ప్రజలకు1948 సెప్టెంబర్ 17 విద్రోహ దినమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. నగరంలోనీ కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం "1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం" సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ, 1942 లో భూపోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రారంభం అయ్యిందనీ, సాయుధ పోరాటం ఉవ్వెత్తున జరుగుతున్న పరిస్థితిలో ఈ ఉద్యమాన్ని అణచి వేయడానికి నిజాంతో ఒప్పందం చేసుకొని నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్ తో మిలటరీ చర్య చేపట్టారనీ అన్నారు. నిజాం ప్రభువును అణచకుండా సాయుధ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టులను ఊచకోత కోశారనీ, మహిళలను అర్ధ నగ్నంగా ఊరేగింపులు చేశారనీ అన్నారు. కమ్యూనిస్టులను అణచడానికి నెహ్రూ ప్రధాన కారణమనీ, నెహ్రూ సైన్యం తెలంగాణ ప్రజలకు చేసింది ముమ్మాటికి విద్రోహ దినమే అన్నారు. చరిత్రను ముస్లింలు, హిందువుల కోట్లాటగా వక్రీకరణ చేస్తున్నారనీ దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య మాట్లాడుతూ, తెలంగాణ లో భూమి కోసం పోరటం, కాశీంరజ్వీ ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాటం కొనసాగిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనలేదని, కానీ నేడు దేశభక్తి చూపిస్తుందనీ విమర్శించారు. సాయుధ పోరాట స్ఫూర్తితో రైతంగ ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా అధ్యక్షత వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు సాయిరెడ్డి, గంగాధర్, శివకుమార్, రమేష్, భారతి, గోపాల్, సత్యం, మోహన్, రాజేశ్వర్, సాయి కిరణ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ "సాయుధ పోరాట" స్ఫూర్తినీ కొనసాగిద్దాం.

**ప్రజాస్వామ్య వికాసానికి పాటుపడుదాం.**

**సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, సెప్టెంబర్ 17:**



తెలంగాణ సాయుధ పోరాట వీరుల స్ఫూర్తినీ కొనసాగిస్తూ, ప్రజాస్వామ్య వికాసానికి పాటుపడుదాం అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పిలుపునిచ్చారు. రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య పాలన, జాతి నిర్మాణం మనుగడలో ప్రతీ పౌరుడి పాత్ర కీలకమని, ప్రజాస్వామ్య విలువలు ప్రణవిళ్ళినప్పుడే సమాజం వికసిస్తుందని ఆయన పేర్కొన్నారు.
రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమై, ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజాపాలన, జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ నర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, నిరంకుశ నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కొరకు, సామాన్యులను అసమాన్యులుగా మలచి భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన మహోత్తర పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొంది యావత్ భారత దేశం స్వాతంత్ర్య సంబరాలు చేసుకుంటుంటే తెలంగాణ మాత్రం నిజాం నిరంకుశ రాచరికి పాలనలోనే హైదరాబాద్ సంస్థానంలో అనేక అరాచకాలతో ప్రజలు పడరాని కష్టాలు పడ్డారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజల ప్రాణ త్యాగాలను స్మరించు కుంటూ, తెలంగాణ ఉద్యమంలో అసువుల బాసిన అమరవీరుల ఆశయాల సాధనకు, రాష్ట్ర ప్రజల మధ్య ఐక్యత, శాంతి మరియు సోదరభావాన్ని పెంపొందించడం కొరకు నిబద్ధతతో ప్రతి ఒక్కరూ కృషి చేయలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు రెండు నిముషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టియులో ప్రొఫెసర్ రాంబాబుకు ఘన సన్మానం.



**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:**

తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డ్ పొందిన ప్రో. రాంబాబు గోపిశెట్టిని వైస్-ఛాన్సలర్ ప్రో.టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఎం. యాదగిరి సమక్షంలో తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ శాలువ, మెమొంటో, పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. ఏ. పున్నయ్య మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా ప్రొఫెసర్ రాంబాబు ఉన్నతమైన బోధనతోపాటు అత్యున్నతమైన పరిశోధకులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొంధారని తెలిపారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ మోహన్ బాబు మాట్లాడుతూ, పారదర్శకంగా రాంబాబుని ఉత్తమ అధ్యాపక అవార్డును ఎంపిక చేసి ఉన్నత విద్యాశాఖకు పంపినందుకు విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ అడికే నాగరాజు, డాక్టర్ శిరీష, డాక్టర్ బాలకిషన్, డాక్టర్ జమీల్, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ సంపత్, డాక్టర్ ఎల్లోసా, డాక్టర్ హరిత, డాక్టర్ అంజయ్య, డాక్టర్ ప్రతిజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట యోధుల పటిమ భావి తరాలకు తెలియజెప్పాలి.





**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

తెలంగాణ పోరాట యోధుల పటిమ భావి తరాలకు తెలియజెప్పాలనీ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం అధ్యక్షులు దినేష్ కులాచారితో కలిసి ఎమ్మెల్యే త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, 1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వాతంత్రం లభించి దేశం నలుమూలల సంబరాలు జరుపుతుంటే, దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థానం మాత్రం ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో బందీగా ఉండటం జరిగిందన్నారు.కాసిం రాజ్వీ లాంటి క్రూర మృగాలు మన తెలంగాణ ఆడబిడ్డల మానాలు దోచుకుని, బట్టలిప్పి బతుకమ్మ ఆడించిన సందర్భంలో ఎదురు తిరిగిన ఎందరో తెలంగాణ సాయుధ పోరాట వీరులను సజీవంగా దహనం చేసిన దుర్మార్గుడు నిజాం నవాబు అని అన్నారు. పోరాడితే పోయేది ఏమీ లేదని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాంజీగోండ్, దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ, దాశరధి కృష్ణమా చార్యులు, షోయబుల్లా ఖాన్ ఎందరో మహనీయులు నిజాంకు ఎదురుతిరిగి ప్రాణాలు అర్పించారని అన్నారు .తెలంగాణ బిడ్డల ఆత్మగోషాను అర్థం చేసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో (పోలీస్ యాక్షన్ )తో నిజాం మెడలు వంచి, నిజాం కబంద హస్తల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ బిడ్డలకు 1948 సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్రం లభించిందని పేర్కొన్నారు.

**యుగపురుషుడు నరేంద్ర మోదీ.**

కాగా, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా
బుధవారం జిల్లా కేంద్రంలో బిజెపి శ్రేణులు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భరతమాత ముద్దుబిడ్డ, మూడోసారి దేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు. నిరంతరం భరతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు న్యాలం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంతోనే సమాజానికి ప్రయోజనం.

**జిల్లాలోనీ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ క్యాంప్ లు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి**



మహిళల ఆరోగ్యంపై దృష్టి పెడితేనే సమాజానికి ప్రయోజనం కలుగుతుందని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దోమకొండ లో జరిగిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, స్వస్థనారి అంటే ఆరోగ్యవంతమైన మహిళ అని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆమె కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అందుకోసమే ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పై దృష్టి పెట్టి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందన్నారు. మహిళల కోసం స్పెషల్ గా ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలు వచ్చే నెల రెండవ తేదీ వరకు జిల్లాలో ఉన్న 20 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలతో పాటు రెండు ప్రాథమిక పట్టణ వైద్య కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులతోపాటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులకు చెందిన ప్రత్యేక డాక్టర్లతో నిర్వహిస్తున్నామని, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ శిబిరంలో 124 మంది మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ప్రభు కిరణ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిరీష, రాధిక, అనురాధ, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ విజయలక్ష్మి, దోమకొండ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.